# వనిత

(సాహిత్య వ్యాసాలు)



అయ్యగారి సీతారత్నం

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | గురజాడ వారి బుచ్చమ్మ | 1 |
| *2.* | స్త్రీ వాదం తొలిరూపం - గురజాడ కవిత్వం | 9 |
| 3. | జాషువా కవిత్వం - సామాజిక మానవ విలువలు | 17 |
| 4. | కుటుంబరావు కథలు - స్త్రీ పాత్రలు | 23 |
| 5. | రావిశాస్త్రి 'ఇల్లు' - ఒక పరిశీలన | 32 |
| 6. | మానవి | 39 |
| 7. | స్త్రీల కావ్యాలు - అవతారిక పరిణామక్రమము | 51 |
| 8. | ప్రతీకార ద్రోణుడు | 59 |
| 9. | గంగా శంతనులకథ - సామాజిక విలువలు | 63 |
| 10. | గౌరవాధిపత్య పోరులో ఆత్మాహుతి అయిన సతీదేవి | 68 |
| 11. | సుగాత్రిశాలీనుల కథ - శ్రమైక జీవన సౌందర్యం | 72 |
| 12. | చారిత్రక పరిణామ క్రమంలో స్త్రీ వెనుకబడడానికి కారణాలు - ఒక విశ్లేషణ | 80 |
| 13. | ఆధునిక కాలంలో స్త్రీల చైతన్యానికి కారణాలు | 97 |
| 14. | స్త్రీవాద కథలు - స్త్రీల జీవిత చిత్రణ | 114 |
| 15. | సంఘటనాత్మక కవిత్వం | 125 |
| 16. | స్త్రీల సమస్యా పరిష్కార మార్గాలు- తెలుగు సాంఘిక సినిమా పాత్ర | 136 |
| 17. | ప్రకటనలు - జండర్ స్పృహ | 149 |
| 18. | మూడు మంచి చిత్రాలు | 155 |
| 19. | బమ్మిడి జగదీశ్వరరావు కథలు | 162 |
| 20. | కుప్పిలి పద్మకథలలో రాజ్యాంగ నైతికత | 174 |

# గురజాడ వారి బుచ్చమ్మ

కన్యాశుల్కంలోని బుచ్చమ్మ అనకుండా గురజాడ వారి బుచ్చమ్మ గురించి మాట్లాడమన్నారు, రాజాం సభలో రామినాయుడుగారు. బహుశా కన్యాశుల్కం అంటే 'కన్యాశుల్కం' సినిమాలోని బుచ్చమ్మ అనుకొంటారేమో నని అయివుంటుంది. నిజానికి గురజాడ భావజాల స్థాయిని ఏమాత్రం అందుకో లేకపోయింది తెలుగు సినిమా. స్త్రీవాదులు వచ్చేదాకా తెలుగుసాహిత్యం కూడా గురజాడని స్త్రీలవిషయంలో అందుకో లేకపోయింది. కన్యాశుల్కంలో మధురవాణి ఆకర్షించినంతగా విమర్శకుల్ని బుచ్చమ్మ ఆకర్షించలేదు. ఒక అమాయక పాత్రగా మాత్రమే పరిగణించారు. వోల్గా లాంటి మేధావులు కూడా గిరీశం మాటలకి ఔనుకాబోసు....... అని అతనితో వెళ్లడం తప్ప ఆ పాత్ర ఏమీ చేయలేనిదిగానే గుర్తించారు.

అయితే గురజాడ అసలు కన్యాశుల్కం నాటకం ఎవరికోసం రాసారు? అని ప్రశ్నించుకొంటే కన్యాశుల్కానికి బలి అయి పోయిన బుచ్చమ్మ లాంటి స్త్రీలకొరకే అనేది స్పష్టం. వారి పట్ల ఆర్ద్రతతోనే, వారి జీవితాలలో మార్పుకోసమే, వారి జీవన సమస్యల పరిష్కారం కొరకే కలం పట్టారు. ఇలాంటి స్థితి మారాలనే సుబ్బి పెళ్లి ఆపడమనే అంతర్నాటకాన్ని సృష్టించి పాఠకులికి కన్యాశుల్కం పట్ల పూర్తి ఏహ్యాభావాన్ని కలిగించారు. కన్యాశుల్కానికి బలి అయిన ముగ్గురు విధవలు మీనాక్షి, పూటకూళ్లమ్మ, బుచ్చమ్మల ద్వారా కన్యాశుల్కం, బాల్య వివాహాల వలన స్త్రీలు ఎదుర్కొంటున్న లైంగిక అణచివేత, లైగింక దోపిడి, అనారోగ్యం ....... వీరిలో ఏర్పడిన మొరటుదనం చిత్రించి వైవిధ్యభరితమైన నాటి సామాజిక జీవన చిత్రాన్ని కళ్లముందుంచారు. మీనాక్షి ద్వారా గర్భస్రావాలూ....... అనారోగ్యం, అపహాస్యం, పోలీసుల బాధ....... పూటకుళ్లమ్మ పాత్ర ద్వారా మోసపోవడం..... దాని వలన ఏర్పడిన మొరటుదనం, బుచ్చమ్మలో ఆలోచనతో కూడిన బాధ్యత..... చూపించారు.

ముగ్గురూ ఒకే కులానికి చెందిన విధవలూ స్త్రీలే అయినా మానవ నైజపరిశీలనా శక్తితో వారిలో భిన్న పార్శ్యాలూ చూసించారు గురజాడ.

# స్త్రీ వాదం తొలిరూపం - గురజాడ కవిత్వం

తెలుగు కవిత్వంలో ఆధునికతకు ఆద్యుడు గురజాడ. వస్తువు (content) లోను రూపం (form) లోను అభివ్యక్తి (expression) లోను గురజాడ సాధించిన నవ్యత తర్వాత కవులకు మార్గదర్శకమయింది. సామాజిక విలువల దృష్ట్యా పరిశీలిస్తే గురజాడ తనకాలం కన్నా ముందు చూపున్న కవి. నేడు రూపుదిద్దుకొన్న స్త్రీవాద కవిత్వానికి బీజాలు గురజాడలోనే కన్పిస్తాయి.

గురజాడకి ముందు ప్రబంధ కవిత్వం, తరువాత భావకవిత్వం కన్పిస్తాయి. ప్రబంధ కవుల దృష్టిలో స్త్రీ కేవలం ఒక భోగవస్తువే! వాళ్ళు స్త్రీని కేవలం శరీరపరంగానే చూసారు. భావ కవులు స్త్రీ అంతరంగాన్ని స్పృశించారు. కానీ, ఆ అంతరంగం కేవలం పురుషునికి అనుకూలమైన ప్రణయంతో నిండినటువంటిదే! ఈ ఇరువర్గాల కవులకు భిన్నంగా, స్త్రీని ఒక వ్యక్తిగా, సమాజ భాగస్వామినిగా పురుషునితో సమానమైన ప్రతి పత్తిగల ఒక మనిషిగా గుర్తించాడు. ఆమె నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి స్పందించాడు. ప్రగతి శీలకమైన, ఆచరణ యోగ్యమైన పరిష్కార మార్గాలు కూడా సూచించాడు.

గురజాడ కవితల్లో మొదటిదైన ముత్యాల సరం గేయంలో కుటుంబంలో స్త్రీ స్థితి తెలుస్తుంది. పట్టణంలో సంఘ సంస్కరణ ప్రవీణులతో కలిసిమెలసి ఉండి, అన్ని కులాల వారితో సహపంక్తి భోజనాలుచేసి వచ్చిన భర్తతో, అతని భార్య చేసిన సంభాషణ మూలంగా మనకు నాటి ఉమ్మడి కుటుంబంలో స్త్రీ స్థితి తెలుస్తుంది. మన కుటుంబ వ్యవస్థలో భర్తచేసిన ఏ సంప్రదాయ వ్యతిరేకమైన పనైనా భార్యగా స్త్రీయే నిందలు భరించవలసి వచ్చేది. ఆ సంగతే సంఘ సంస్కర్తలతో కలసిమెలసి ఉండి వచ్చిన భర్తతో.

"తోడి కోడలు దెప్పె; పోనీ
సాటి వారోదార్చె పోనీ

# జాషువా కవిత్వం - సామాజిక మానవ విలువలు

“జీవితానుభవం నుండీ మానవ విలువలని కురిపించిన సుకవి” జాషువా. ఈ రోజు మనం సామాజిక విలువలని, మానవ విలువలని, విలువలతో కూడిన విద్య, అని సమాజానికి, యువతకి అత్యవసరంగా వేటిని భావిస్తున్నామో అవన్నీ జాషువా కళాత్మకంగా అందించారు.

వేటివలన సామాజిక జీవనం తరంతరం నిరంతరంగా శాంతియుతంగా, అవిచ్ఛన్నంగా మనగలుగుతోందో వాటిని సామాజిక విలువలు అంటారు. విలువలు అనే మాట కూడ ఆధునికమే. అంతకు ముందు వీటిని ధర్మాలు అనేవారు. అయితే సామాజిక ధర్మాలు మారుతూ ఉంటాయి. ప్రతి సమాజం కొన్ని తనవైన విలువల్ని గుర్తిస్తుంది. అనంతరకాలంలో ఇవిమారే అవకాశం ఉంది. ప్రతిసమాజం తనదైన విలువల నుండీ కొన్ని మానవ విలువలని రూపుదిద్దుకొంటుంది. అవి సార్వజనీనమైనవి. సామాజిక స్థితి నుండీ కొన్ని విలువలు వస్తాయి. ఏధర్మాలు పాటించడంవలన వచ్చే ఫలితాలవలన పెద్ద సమూహానికి సుఖశాంతులు, ఆనందం వస్తాయో ఆధర్మాలనే సామాజిక విలువలు అంటారు. సామాజిక ధర్మాలు అధికమానవ సమాజానికి, ప్రకృతి మనుగడకి విఘాతం కలగనంతవరకూ ఉపయోగిస్తే అదిమానవవిలువ. ఈ విలువలు ఏ సమాజానికైనా, భారతీయ సమాజముకావచ్చు. సాదీ సమాజం కావచ్చు, అమెరికా సమాజం కావచ్చు. సమానంగా అవసరమైనవి. ఒకోసారి మానవవిలువస్థాయి పెరిగితే సమాజానికి తాత్కాలిక విఘాతం కలిగినా శాస్వత ఉపయోగం కల్పించేదే మానవవిలువగా చెప్తారు.

మనిషికి ఎల్లప్పుడూ శాంతిని, ఆనందాన్ని కలిగించేదే విశ్వస్థాయిలో మానవులకు విలువైనది అవుతుంది. విశ్వమానవ విలువలు వేరు. నమ్మకాలు వేరు. నమ్మకాలు కాలానుగుణంగా మారుతుంటాయి. నమ్మకాలు దృష్ట్యా ఒకరిదృష్టిలో విలువైనది మరొకరి దృష్టిలో కాదు. విలువలకి సత్యావగాహన చాలా అవసరం. ఈ సత్యావగాహనతో జాషువా హేతుబద్ధంగా,

# కుటుంబరావు కథలు - స్త్రీ పాత్రలు

ప్రముఖ రచయితల కథలలో సాధారణంగా స్త్రీల పట్ల పూర్తి సానుభూతి కలిగించే పాత్రలు, వారిపట్ల ఉన్న అణచివేతపై ఆగ్రహం కలిగించేవి, భావుకత్వంతో ఓలలాడించేవి చైతన్యంతో సంచరించేవిగా కన్పిస్తాయి. కానీ కుటుంబరావుగారి కథలలో స్త్రీ అణిచివేత పట్ల పూర్తి ఆగ్రహాన్ని కలిగించేవిగానీ, సానుభూతి పొందేవిగానీ, పూర్తి భావుకత్వంగానీ కలిగించకపోయినా తార్కికతతో కూడిన ఆలోచనని కలిగిస్తాయి. స్త్రీల వెనుకబడినతనం, గయ్యాళితనం పట్ల అసహ్యం కలిగించేలా ఉన్న పాత్రలు. వివాహంతో జీవనమాధుర్యాన్ని కోల్పోయే పాత్రలు, సమాజంలో గొప్పగా అనుకునే పాతివ్రత్యం అంతా భ్రమేననిపించే పాత్రలు, స్వేచ్ఛగా సంచరించే పాత్రలు.... ఇలా వైవిధ్యభరితంగా స్త్రీ పాత్రలు కన్పిస్తాయి. 1930-40ల మధ్య రాసిన కథలలో పితృస్వామ్య వ్యవస్థ ప్రభావంలేని పాత్రలు. ఆ వ్యవస్థ ప్రభావాన్ని ఏమాత్రం లెక్కచేయని పాత్రల్ని గుర్తించగలం. స్థల కాలాల్ని మించిన పాత్రల్ని సృష్టించి క్రాంత దర్శకత్వాన్ని నిరూపించుకొన్నారు కొ.కు.

'పెళ్ళికూతురు' కథలో రాఘవయ్య, వెంకటేశ్వర్లు స్నేహితులు. వెంకటేశ్వర్లు రెండవభార్యకి తన కొడుకు లక్ష్మీకాంతంకి సంబంధం వుందనుకొని ఇంట్లోనుండి వెళ్ళగొడతాడు. తర్వాత రెండో భార్య చనిపోతుంది. అప్పుడు రాఘవయ్య తన కూతురు శారదని ఇచ్చి చేద్దామనుకొంటాడు. ఈ కథలో శారదే ప్రత్యక్ష స్త్రీ పాత్ర. వెంకటేశ్వర్లు రెండో భార్య అ ప్రత్యక్ష పాత్ర. రెండోభార్య తప్పు చేసినట్టుగా అన్యాపదేశంగా తెలుస్తుంది. శారద మాత్రం చైతన్యవంతమయిన పాత్ర. వెంకటేశ్వర్లు ఆమెతో మాట్లాడినపుడు శారద చాలా ధైర్యంగా, కోపంగా తన అభిప్రాయాల్ని, ఇష్టాల్ని తెలియజెప్పిన పాత్ర. "నన్ను మా నాన్న మీకిచ్చి చేస్తే నూతిలో పడతాను. జ్ఞాపకం ఉంచుకోండి. నేనాడపిల్లలందరి లాంటి దాన్ని కాను. మా అమ్మ నన్నెప్పుడూ శక్తీ అని పిలుస్తుంది." అని చెప్తుంది. అతని కొడుకు లక్ష్మీకాంతం పట్ల తన స్నేహం, శిష్యత్వంతో తాను ధైర్యంగా ఉన్నానని, అతనిపట్ల నమ్మకాన్ని కూడా ప్రకటిస్తుంది. అతను తన కొడుకుకిచ్చి పెళ్ళి చేస్తాననగానే.... "కళ్ళనుంచీ

# రావిశాస్త్రి 'ఇల్లు' - ఒక పరిశీలన

సామాజిక దోపిడిని వివరించిన నవల 'ఇల్లు'. వ్యాపార బంధాలు బలపడే ఈ ప్రపంచంలో దోపిడీకి గురవుతున్న మధ్యతరగతి వర్గం క్రింది స్థాయికి దిగజారిపోవడం ప్రధానంగా చిత్రించిన నవల.

ఈ నవలలో సామాజిక దోపిడీ మూలాల అన్వేషణ కన్పిస్తుంది. మానవత్వాన్ని మంటగలిపే పరమదుర్మార్గులు ఎంతమంది ఎలా వుంటారో, వాళ్లు పరద్రవ్యాన్ని ఎలా కాజేస్తారో అనే విషయాన్ని తనదైన హాస్యధోరణిలో వివరిస్తారు. రావిశాస్త్రి వ్యంగ్యవర్ణనలతో ఒకో సంఘటనను మరచిపోలేని ఘట్టంగా మనసుకి హత్తుకునేటట్టు చేస్తారు.

చిట్టెమ్మ అనే విధవరాలి ఇల్లుని సోమయాజులు మోసంతో సంపాదించి, తన అల్లుడికి, మనోహరానికి పంచడం ఇందులో ప్రధాన కథాభాగం. ఈ ఇల్లు ఎక్కడ వుందో అక్కడికి తీసుకువెళ్తారు. 'ఒకప్పుడు రాజవీధి..' అంటూ మొదలెట్టి ఆ ఇరుకు వీధులలో బట్టీల కర్ర బడ్డీల దగ్గరనుండి కొట్లాటల వరకూ అన్నీ కళ్లకి కన్పింపజేస్తారు. అటువంటి వీధిలో చొచ్చుకుపోయిన సందుకి, ముడుచుకు పోయిన సందుకి ఆనుకొని వుందట చిట్టెమ్మ ఇల్లు. విశాఖ వన్‌టౌన్ వీధుల్ని గుర్తుచేసేట్టుగా వర్ణించారు.

చిట్టెమ్మ ఇల్లు అతి చవకగా కొట్టేయాలనే దురుద్దేశంతో ఎప్పటినుండో అద్దెకున్న అనంతం మీద దావా వేయిస్తాడు సోమయాజులు. ఆ హడావుడిలోనే 2000 రూపాయలిచ్చి 22000 రూపాయలిచ్చినట్టుగా పురోణి పుట్టిస్తాడు. తర్వాత 75000 రూపాయలకి తనకి ఇల్లు అమ్మిందని ప్లీడరు రెడ్డినాయుడు దగ్గరకి వెళ్తాడు. అక్కడ ప్లీడరు గుమస్తా సూరిబాబు అనే డోన్ట్ కేర్ మేస్టర్. 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' అయినాసరే మూట విప్పితేనే ఏ పనయినా చేసేవాడ్ని మనకి పరిచయం చేస్తారు.

ఈ డోన్ట్ కేర్ మేస్టరు సోమయాజులు దగ్గర కాఫీ, టిఫిన్ కొట్టేసి గద (విస్కీ) సమర్పిస్తానన్నాక ప్లీడర్ లేనపుడు, కోర్టులో వాయిదా అడిగించకుండా మూడుసార్లు పిలిపించి, చిట్టెమ్మ ఇంటిలో అద్దెకుంటున్న అనంతం ఇల్లు

# మానవి

ఓల్గా మానవి నవల 1989లో రచించారు. ఈ నవల స్త్రీ వాద దృష్టితో స్త్రీల జీవితాన్ని ముఖ్యంగా వివాహ వ్యవస్థని విశ్లేషించి స్త్రీ మూస నమూనా జీవిత విధానం దానిలో ఏ మాత్రం తేడా వచ్చినా దానిని కాపాడు కోవడానికి స్త్రీలు తీవ్ర ప్రయత్నం చేయడం, ఆ ప్రయత్నంలో వచ్చే మొరటుదనం, వారు పోగొట్టుకొనే జీవనమాధుర్యం గురించి స్పష్టం చేస్తూ స్త్రీల సామాజిక భాగస్వామ్య ఆవశ్యకతని తెల్పుతూ వారు కేవలం పితృ స్వామ్య వ్యవస్థ నమూనా జీవులుగా కాకుండా మానవత్వంతో జీవించాలనే స్ఫూర్తినిచ్చే నవల మానవి. మానవ సంబంధాలన్నిటినీ లైంగికబంధాలే నియంత్రించడాన్ని బయటపెడ్తూ లైంగికతపట్ల, లైంగిక భావజాలం పట్ల ఆలోచన కలగజేస్తుంది. కేవలం ఒక లైంగిక బంధం జీవితాన్ని మొత్తంగా నియంత్రించే విధానంలో ఉండే డొల్లతనంపట్ల, స్త్రీ జీవితాన్ని ఆ భావజాలం పట్టికుదిపేసి జీవితం శూన్యం అన్పించే విధంగా స్త్రీలని తయారు చేసిన ఈ వ్యవస్థ పట్ల ఆగ్రహం కలగజేసే మంచి నవల.

స్త్రీ వాదం అనగానే పురుషుల పట్ల వ్యతిరిక్తతని తెల్పుతుందని, కేవల పురుషాహంకారం గురించి తెల్పుతుందనే భ్రమని పోగొట్టి, పితృ స్వామ్యభావ జాల ప్రభావంతో పెరిగిన స్త్రీలలో మార్పురావలసిన అవసరాన్ని నొక్కివక్కాణించిన నవల. పితృస్వామ్య వ్యవస్థ ప్రభావం స్త్రీ, పురుషుల ఇద్దరి మీద ఉంటుందనే సత్యం నేటికీ కొందరికి అర్థం కాని విషయం అందువలనే స్త్రీయే స్త్రీకి శత్రువు అనే మాట బాగా వినబడుతుంది. పితృ స్వామ్య ప్రభావంతో ఉండే స్త్రీ. పురుషులు దానిని వ్యతిరేకించేవారిని శత్రువుగానూ, తక్కువవారిగానూ పరిగణిస్తారు. అటువంటి వ్యక్తులు మారాలంటే ఆ పితృస్వామ్య ప్రభావం వాళ్ళలో ఎంత లోతుగా ఇంకిందో గుర్తింపజేసి ఆ భావజాలంలో మార్పు కొరకు ప్రయత్నించవలసిన అవసరం ఉంది. ఈ ప్రయత్నం ఈ నవల ముఖ్య ఉద్దేశ్యముగా కనబడుతుంది. అలాగే ఇవాళ సుప్రీమ్ కోర్టు కూడా గుర్తించిన 'సహజీవనం' 20 సంవత్సరాల క్రితమే క్రాంత దర్శకత్వంతో చిత్రించారు.

# స్త్రీల కావ్యాలు - అవతారిక పరిణామక్రమము

కావ్యరచనకి గల నేపథ్యం తెలియ జేసేదే అవతారిక. ప్రాచీన కాలంలో అవతారికగా చెప్పినదే తర్వాత కాలంలో ముందు మాటగా మారింది. ప్రాచీన కావ్యాలలో అవతారిక కావ్యంలో అంతర్భాగము. ప్రాచీన కావ్యాలలో కథారంభానికి ముందుభాగంగా ఉండేది. కవులే స్వయంగా రచించేవారు. ఆధునిక కావ్యాలలో కావ్యాన్ని, కవిని పరిచయం చేస్తూనో లేక కావ్య ప్రయోజనాన్ని పరిధిని, ధృక్పథాన్ని తెలియజేస్తూనో కావ్యానికి ముందుండే 'ముందుమాట'గా మారింది. దీనిని కవిగానీ, ఇతరులు గానీ రచిస్తారు. ప్రచురణ ప్రారంభమైన తరువాత ప్రాచీన కావ్యాలు ముద్రించి నప్పుడు - పరిష్కారాలు, ప్రతులు విషయం పాఠాంతరాలు, కవితా విశేషాలు, కవికాలం చారిత్రక విషయాలు మొదలైనవి చర్చిస్తూ పీఠికలుగా ప్రముఖులు రాసినవి ముందుగా కన్పిస్తాయి.

అవతారికకి సమానార్థకంగా ముందుమాట, ప్రస్తావన, పరిధి, లక్ష్యం, ప్రకాశం, ముచ్చట, తొలిపలుకు, మున్నుడి, మొదటిమాట, విజ్ఞప్తి పరిచయం, మనవి, ఉపక్రమణిక, పీఠిక, స్వగతం ఆశీస్సు, అనుభూతి మొదలైనవి అనేకం వాడుకలో ఉన్నాయి. ఇవేగాక ప్రత్యేకంగా యోగ్యతాపత్రం, ముందుకుపోయే ముందు.... లాంటివి కూడా కన్పిస్తాయి.

**అవతారిక నిర్మాణం - ఆవశ్యకత :**

మొదట శుభారంభంతో, ఇష్టదేవతాస్తుతి, గురుస్తుతి, సుకవిస్తుతి కుకవి నింద, కవి వంశాదులు, కథోత్పత్తి దానికి సంబంధించిన స్వప్నవృత్తాంతము, కృతిపతివర్ణన, కవితాతత్వం లేదా స్వీయకవితా లక్షణాలు కృతి కర్తవంశాది వర్ణన, షష్ట్యంతములు కన్పిస్తాయి. ఈ అంశాల వలన కవికాలం చారిత్రక విషయాలు, నాటి కవితా ధోరణి, కవుల మతం మొదలైన అనేక విషయాలు తెలుస్తాయి.

ముద్రణ ప్రారంభమవడంతో అవతారికలో కూడా అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు కవికి పాఠకుడికి సూటిగా సంబంధముండేది. తర్వాత

# ప్రతీకార ద్రోణుడు

అవమానం, దరిద్రం అనుభవించి దాని వలన పగ ప్రతీకారంతో నిండిన విద్యాధికుడు ద్రోణుడు, ప్రతీకారానికి కారణభూతుడు. ద్రుపద మహారాజు. ప్రతీకారేచ్ఛ ప్రణాళికలో బలి అయిన అమాయకుడు గురు భక్తి పరాయణుడు ఏకలవ్యుడు. ద్రోణుడు ఏకలవ్యుడ్ని బొటన వ్రేలు గురుదక్షిణగా కోరిన నేపథ్యం పరిశీలిస్తే ప్రత్యక్ష ప్రియ శిష్యుడు గానే కాక అర్జునుడిని ఒక ఆయుధంగా ద్రోణుడు తయారుచేసాడని స్పష్టమౌతోంది. కారణం ద్రుపద మహారాజుపై ప్రతీకారేచ్ఛ.

ద్రుపదుడు, ద్రోణుడు ఒకేచోట వేదాధ్యయనం చేసి, విలువిద్యలు నేర్చుకొన్నారు. ద్రుపదుడు పాంచాల దేశానికి అభిషిక్తుడయితే ద్రోణుడు ఇంకా విద్యని కొనసాగించాడు. పరశురాముని దగ్గర అనేక దివ్యాస్త్రములు ప్రయోగ రహస్యములను గ్రహించాడు.

తండ్రి ఆజ్ఞమేరకు కృపిని పెండ్లి చేసుకొని అశ్వత్థామ అనే పుత్రుడిని పొందాడు. కుటుంబపోషణ కష్టమయినది. ‘‘ధనంబు లేమిం గుటుంబ భరణంబునం దసమర్థండనయియుండియు’’ (ఆదిపర్వం, పంచమాశ్వాసం 214)

ఇతరులని యాచించడానికి మొదట ఇష్టపడలేదు. కానీ కుమారుడి భాధ చూడలేకపోయాడు.

‘‘ధనపతుల బాలురు ముదంబున నిత్యముంబాలు ద్రాపంబోయిన సస్మృత్తనయుండు వీండు బాల్యంబున నేడ్చెను బాలు నాకు బోయండనుచున్’’

ఎంతటి ఉన్నత విద్యనార్జించినా దరిద్రమే ‘‘దారిద్ర్యంబుకంటె గష్టంబొండెద్దియులేదు’’ అని భరియింపలేక బాల్య సఖుడగు ద్రుపదుడి వద్దకు వెళ్తాడు. ధనము ఇవ్వలేకపోయినా నాలుగు పాడియావులయినా ఇవ్వకపోడని ఎంతో ఆశతో, ఆత్మాభిమానాన్ని చంపుకొని వెళ్ళిన ద్రోణుడిని

# గంగా శంతనులకథ - సామాజిక విలువలు

నన్నయ్య మహాభారతం ఆదిపర్వం - చతుర్థాశ్వాసములో, 'గంగావసువుల సమయం.' అనే శీర్షికతో గంగాశంతనుల కథ కనబడుతుంది. ఈ కథలో గంగాశంతనుల సంగమం, అష్టవసువులవృత్తాంతం కూడా తెలిపారు. ఈ రెండింటి ద్వారా సార్వజనీన సామాజిక విలువల్ని ప్రజలకి అందించారని స్పష్టంగా చెప్పవచ్చు. నేడు మనం దేనిని సామాజిక విలువగా గుర్తిస్తున్నామో అదే ప్రాచీన కాలంలో ధర్మం, అని వ్యవహరించేవారు. ఈ సామాజిక విలువలపట్ల అవగాహన స్పష్టత, ఆచరణే వ్యక్తిత్వం వికాసం. ధర్మం అనేది కూడా కాలాన్ని బట్టీ దృక్పథం మారినప్పుడు మారుతుంది. ఉదాహరణకి స్త్రీధర్మాలు, కులధర్మాలలో ఆధునిక యుగంలో మార్పుని మనంగుర్తించగలం. అందుకనే తిలక్ మన సంస్కృతి గురించి తెలుపుతూ

**"యుగయుగానికీ స్వభావం మారుతుంది.**
**అగుపించని ప్రభావలకి లోనవుతుంది...**
**మనగలిగినదీ, కాలానికి నిలబడగలిగినదీ వద్దన్నా పోదు"**

అంటారు. ఇలా మనగలిగినదీ కాలానికి నిలబడే విలువలే సార్వజనీన సామాజిక విలువలు. గంగాశంతనుల కథలో మనం వీటిని గుర్తించగలం. ఈ కథ శంతనుడి పూర్వజన్మవృత్తాంతంతో మొదలవుతుంది. ఇక్ష్వాకువంశంలో పుట్టిన మహాభిషు అనేవాడు ఉత్తమ ధర్మస్వభావుడై వేయి అశ్వమేథ యాగాలను, నూరురాజసూయ యాగాలను చేసి దేవతలను సంతృప్తి చేసి స్వర్గలోక ప్రాప్తిని పొందుతాడు. ఒకానొక రోజు బ్రహ్మదేవునికొలువులో దేవర్షిగణంబుతో పాటు బ్రహ్మని సేవిస్తున్న సమయంలో గంగాదేవి స్త్రీ రూపధారిణియై వస్తుంది. ఆ సందర్భంలో

**"ఊరుమూలమేర్పడగన య్యువిద వలువు**
**దొలగెననిలంబు చేతవిధూతమగుచు**
**నమరులెల్ల, బరాఙ్ముఖులైరి, దాని**
**సాభిలాషుడై చూచెమహాభిషుండు"** (శ్రీమంధ్ర మహాభారతం - ఆది - చతుర్థా -పేజి 360)

# గౌరవాధిపత్య పోరులో ఆత్మాహుతి అయిన సతీదేవి

ప్రాచీన సాహిత్యంలో ఎన్నో పాత్రలు నేటికి కూడా సజీవంగా అనిపిస్తూ జనజీవనంలో మమేకమై కనిపిస్తాయి. అందులో సతీదేవి పాత్ర ఒకటి. పిలువని పేరంటానికి పోయిన సతీదేవి అవమాన భారాన్ని భరింపలేక ఆత్మాహతి చేసుకుంటుంది. ఈ ఆత్మాహుతికి ప్రేరేపించిన పరిస్థితులు, అమె మానసిక పరిస్థితిని ప్రవర్తనావాదం, స్త్రీవాద, విమర్శనాపద్ధతుల్లో విశ్లేషించడం - తద్వారా నేటి అత్యాధునిక మానవ ప్రవర్తనలో రావలసిన మార్పుని గుర్తించడం ఈ పత్ర ముఖ్య ఉద్దేశం. ఈ ఉద్దేశ వివరణని పోతన రచించిన వీరభద్రవిజయం - అనే కావ్యం ఆధారంగా వివరించగలను.

పోతన భాగవతంలోవలె ఏకేశ్వరోపాసన లాంటి భావపరిపక్వత లేకుండా శైవమత తత్వముతో వీరభద్ర విజయం రచించారు. పోతన ఆశు కవితా ధోరణి వీరభద్రవిజయంలోనూ కనిపిస్తుంది. అంతే కాదు, పోతన స్త్రీ పాత్రల మనోభావాలు ఘర్షణను చిత్రీకరించటంలో సిద్ధహస్తుడని స్పష్టమవుతుంది. పాత్రలు దేవపాత్రలైన మానవ కౌటింబిక సామాజిక సంబంధాలనే పోతన చిత్రీకరిస్తారు.

దక్షుని కూతురు దాక్షాయనే సతి. ఈమెకి ఈశ్వరుడికి వివాహం జరుగుతుంది. వివాహనంతరం సతి కైలాసంలో ఈశ్వరునితో ఉన్న తరుణంలో ఇంద్రాదిదేవతలందరూ శంభుని కొలవడానికి, తమ తమ పనుల వరుస వివరించటానికి కైలాసానికి వెళతారు. ఆ దేవతలంతా తమ తమ కార్యములు వివరించుచూ ఉన్న సమయంలో దక్షుడు కూడా రజతగిరికి శంభుని దర్శనార్థం వెళతాడు. అతడు

"అతడున్......మునులను సంభావించిన
యనువున దనుగారవించె నప్పుడు కరుణన్" దానికి దక్షుడు

"అద్దిర శంకరుండు వినయంబున నాకెదురేగుదెంచినా
పెద్దతనంబెరింగి తగ బెద్దఱికంబొకయించుకైన దా

# సుగాత్రిశాలీనుల కథ - శ్రమైక జీవన సౌందర్యం

పదహారవ శతాబ్దం నాటి  ప్రబంధ ప్రక్రియ అనంతర కాలంలో అనేక విమర్శలకు గురై సాహిత్యము నుండీ తప్పుకొంది ప్రబంధములోని నాయికా - నాయికల ప్రణయం, వారి విరహం మరల కలయుట అనేదే ప్రధాన కథాంశం, నేటి కొత్త సినిమాలకి ఆధారమవడం విశేషం. నేటి సినిమాలలో కూడా అమ్మాయి, అబ్బాయి ప్రేమ వారి కలయకకి కొన్ని అడ్డంకులు చివర్లో వివాహ మవడమే కథ అని మనకి స్పష్టంగా తెలుసు. బహుశా శృంగారం రసరాజమవడం కారణం కావొచ్చు. యువతరం ఎప్పుడూ వుంటుంది. యువతరానికి శృంగార ఆకర్షణ సహజమే. అందువలన నేమో ప్రబంధకవులు శృంగారాన్ని ప్రధానరసంగా తీసుకొని మనోజ కేళీ వర్ణనలకి కూడా వెనుకాడలేదు. అన్ని ప్రబంధాలలాగే కళాపూర్ణోదయంలోకూడా శృంగారమే ప్రధానరసమయినా... కవి ప్రతిభ వలన కొంత భిన్నత్వం కన్పిస్తుంది. అందునా సుగాత్రీ శాలీనుల కథ మరికొంత విశిష్టమైనది. స్వర్ణాభరణములతో అలంకరించుకొన్న భార్య సుగాత్రి పట్ల వ్యామోహితుడు కాని శాలీనుడు-నిరలంకారిగా తోట పనిచేస్తున్న సుగాత్రి సౌందర్యానికి ఆకర్షితుడవటం ఇందలి కథ.

ఈ కథలో మూడు ముఖ్యాంశాలని గుర్తించి పరిశీలించవచ్చు.

1. శ్రమైక జీవన సౌందర్యం.

2. లైంగికత

3. ప్రబంధత్వం

**శ్రమైక జీవన సౌందర్యం :**

సుగాత్రి శాలీనుల కథని శృంగార వైవిధ్యముగా చాలామంది చెప్తారు ఇది కేవల శృంగార వైవిధ్యము కాదు. ఒక సామాజిక అవసరం. స్త్రీని అలంకారిక లైంగిక సాధనంగా గాక ఆమె శ్రమలోని సహజ సౌందర్యాన్ని చూడడం నాటి సమాజానికి ఒక విచిత్ర విషయం. నేడు స్త్రీవాదులు స్త్రీ

# చారిత్రక పరిణామ క్రమంలో స్త్రీ వెనుకబడడానికి కారణాలు - ఒక విశ్లేషణ

ఈ భూమి మీద స్త్రీ పురుషులిద్దరూ ఒకేసారి జీవనం మొదలెట్టారు. జాతి వుత్పత్తిలో ఇద్దరూ సమ ప్రాధాన్యత కలవారు. కానీ పరిణామ క్రమంలో స్త్రీ పూర్తిగా వెనకబడిపోయింది. పురుషుని అభివృద్ధి స్త్రీ మీద, ప్రకృతి మీద కూడా ఆధిపత్యం చలాయించేవరకూ వెళ్లింది. ఇలా స్త్రీ వెనకబడడానికి అనేక కారణాలు ఉన్నాయి.

మోర్గాన్, కార్ల్‌మార్క్స్ మొదలైన సామాజిక శాస్త్రవేత్తల పరిశీలనలను, స్త్రీవాద పరిశోధనలను ఆధారంగా చేసుకొని స్త్రీ వెనుకబడడానికి కారణాలుగా ఈ క్రింది వాటిని చెప్పవచ్చు.

**1. ఉత్పత్తి పరికరాలకి దూరమవడం :**

స్త్రీ జాతి వెనుకబడడానికి ఉత్పత్తి పరికరాలకి దూరమవడమే ముఖ్య కారణం. అయితే ఈ పరికరాలు ఎప్పుడు కనిపెట్టారు? ఎప్పటినుండి వాటికి దూరమయ్యారు? దూరమవడం వలన కోల్పోయినదేమిటనేది పరిశీలించాలి. మానవజాతి మనుగడ ఆరంభించిన తొలిరోజుల్లో స్త్రీ - పురుషుల జీవన విధానం ఎలా ఉంది? ఉత్పత్తి పరికరాలు వచ్చిన తర్వాత జరిగిన మార్పేమిటనేది శాస్త్ర రచనల నుండి తెలుసుకోవచ్చు.

శాస్త్రవేత్తలందరూ జాతి అస్తిత్వానికి ముఖ్యమైన ఆహారాన్ని కేంద్రంగా చేసుకొని అభివృద్ధి చెందిందని ప్రతిపాదించారు. మానవజాతి ఆహార సేకరణ ఆహారోత్పత్తి దశకు చేరుకొంది.

ఆహార సేకరణ దశలో స్త్రీ, పురుషుల మధ్య పునరుత్పత్తికి సంబంధించిన విజ్ఞానం ఏమీ తెలియని మానవునికి స్త్రీ ఒక అద్భుత శక్తిగా కన్పించడానికి అవకాశాలున్నాయి. ఆ ప్రాథమిక దశలో జాతివునికి సంబంధించిన ఆలోచనలు మాత్రమే వుంటాయి. అక్కడ స్త్రీ, పురుషుల మధ్య అసమానతకి, అధికారానికి తావు లేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sadhita**

* * *